క్లుప్తంగా

నేడు బీజేపీ బైక్ ర్యాలీ

తుక్కుగూడ: బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆపార్టీ తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ కోరారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం 10 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

నేడు మీర్‌పేటలో బీఆర్‌ఎస్ యువగర్జన

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్ వద్ద ఆదివారం సాయంత్రం బీఆర్‌ఎస్ యువగర్జన నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నేత అర్కల కామేష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, నియోజకవర్గంలోని యువత పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ధర్మ సమాజ్ పార్టీ కార్యాలయం ప్రారంభం



కందుకూరులో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కందుకూరు: ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్‌పీ) నియోజకవర్గం కార్యాలయాన్ని శనివారం కందుకూరులో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి.దుర్గాప్రసాద్‌మహారాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తమ పార్టీ నుంచి గుండ్రపల్లి అమరేందర్‌ను బరిలో దింపుతున్నామన్నారు. ఈ ఎన్నికల్లో ధర్మం తరఫున నిలబడి పోరాటం చేసే తమ పార్టీనే ప్రజలు బలపర్చాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కన్వీనర్, రాకేష్, నియోజకవర్గం ఇన్‌చార్జి హనోక్, బాలాపూర్, సరూర్‌నగర్ ఇన్‌చార్జిలు రాము, కందుకూరు ఇన్‌చార్జి గూడూరు భాస్కర్, నాయకులు జాషువా, మహిపాల్, అంజయ్య, మహేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బాబా దర్శనానికి రండి


కేఎల్‌ఆర్‌ను ఆహ్వానిస్తున్న జల్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

పహాడీషరీఫ్: చరిత్రాత్మకమైన పహాడీషరీఫ్ దర్గాను దర్శించుకొని, షర్ఫుద్దీన్ బాబా ఆశీస్సులు తీసుకోవాలని జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు.. ఆ పార్టీ మహేశ్వరం అభ్యర్థి కేఎల్‌ఆర్‌ను ఆహ్వానించారు. పార్టీ సీనియర్ నాయకులు సాదిక్ అలీ, అబ్దుల్ బారీ, హబీబ్, మస్న రవికుమార్ తదితరులు తుక్కుగూడలో కేఎల్‌ఆర్‌ను కలిసి పహాడీషరీఫ్ దర్గా మహత్యాన్ని వివరించారు. ఆదివారం బాబాను దర్శించుకునేందుకు వస్తానని ఆయన వారితో పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన జిల్లెలగూడ కాంగ్రెస్ నాయకులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ప్రణీత్‌కుమార్‌రెడ్డి తమ అనుచరులతో శనివారం సాయంత్రం మంత్రి, మహేశ్వరం బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌పై ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని మంత్రి తెలిపారు. అర్కల కామేశ్‌రెడ్డి, నాగరాజు, అనిల్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అనాథ విద్యార్థి చదువుకు రూ.40 వేల విరాళం

దిల్‌సుఖ్‌నగర్: నగరంలోని బొల్లారానికి చెందిన వి.లక్ష్మీనారాయణ- రేణుక దంపతులు ఓ అనాథ విద్యార్థి చదువుకు రూ.40 వేలు విరాళంగా అందజేశారు. ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేఅవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహం విద్యార్థి పొన్నం ప్రణీత్ ఎంబీఏ చదువుకు వారు శనివారం విరాళం డబ్బును అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, దేశంలో ప్రతిష్టాత్మక (ఐసీఎఫ్ఐఏ) ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ ఫైనాన్సియల్ అనలిస్ట్స్ ఆఫ్ ఇండియా, బెంగళూరు క్యాంపస్‌లో అఖిల భారత ఎంట్రన్స్ ద్వారా ప్రణీత్ సీటు సాధించాడన్నారు. అక్కడ హాస్టల్ ఫీజు కోసం అతడికి గృహ అధ్యక్షుడు మార్గం రాజేష్ విజ్ఞప్తి మేరకు విరాళాన్ని అందజేశామన్నారు.


రావిర్యాలలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


దర్గాకు పూలు తీసుకెళుతున్న ఆరీఫ్‌అలీ


కందుకూరు: నేదునూరులో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ తదితరులు

బీఆర్‌ఎస్‌ను అడ్డుకోలేరు

గులాబీ నాయకుల ఇంటింటి ప్రచారం
- అభివృద్ధిని చూసి ఆదరించాలని అభ్యర్థన
- మంత్రి సబితారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకోలు


కందుకూరు: మీర్‌ఖాన్‌పేటలో ప్రచారం చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకులు.


కందుకూరు: పులిమామిడిలో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ శోభ

తుక్కుగూడ: సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ విజయాన్ని అడ్డుకునే శక్తి కాంగ్రెస్, బీజేపీలకు లేవని అధికార పార్టీ నాయకులు అన్నారు. విద్యాశాఖ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పి.సబితారెడ్డికి మద్దతుగా శనివారం రావిర్యాల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కారు గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

దర్గాలో ప్రార్థనలు

పహాడీషరీఫ్: అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి సబితారెడ్డి విజయం సాధించాలని కోరుతూ బీఆర్‌ఎస్ జల్‌పల్లి మున్సిపాలిటీ 11వ వార్డు అధ్యక్షుడు సయ్యద్ ఆరీఫ్‌అలీ శనివారం పహాడీషరీఫ్‌లోని బాబా షర్ఫుద్దీన్ దర్గాలో పూలు, చాదర్ సమర్పించారు. గతేడాది కూడా దర్గాలో పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించి, చాదర్ సమర్పించారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

కందుకూరు: మహేశ్వరం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేస్తామని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని నేదునూరు, మీర్‌ఖాన్‌పేటల్లో సబితారెడ్డి తరఫున రెండు బృందాలుగా ఏర్పడి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ గెలుపు ఆవశ్యమన్నారు. పులిమామిడి గ్రామంలో మాజీ ఎంపీపీ శోభాఈశ్వర్‌గౌడ్ ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచులు రామకృష్ణారెడ్డి, రాంచంద్రారెడ్డి, జ్యోతిశేఖర్‌గుప్తా, ఎంపీటీసీ రాములు, బీఆర్‌ఎస్ నాయకులు కాకి దశరథ, చిర్ర సాయిలు, మహేందర్‌రెడ్డి, బాబయ్య, నందీశ్వర్, అమరేందర్‌రెడ్డి, ఎస్.వెంకటేష్‌గౌడ్, రాజేందర్‌రెడ్డి, ఎ.పాండుగౌడ్, ఉన్ని వెంకటయ్య, రూప్‌చందర్, కొండల్‌రెడ్డి, గణేష్, శ్రీధర్, ఢిల్లీ శ్రీధర్, కాకి రవి, కాకి నర్సింహ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చదువులతల్లి విగ్రహ ప్రతిష్ఠ


కందుకూరు పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠ చేసిన పూర్వ విద్యార్థులు

- కందుకూరు ఉన్నత పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణం
- పూర్వ విద్యార్థుల కృషితో నెలవైన సరస్వతీ మాత

కందుకూరు: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుల తల్లి సరస్వతిదేవి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను 1995- 96 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు శనివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుడు అజయ్‌శర్మ ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజల అనంతరం విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పూర్వ విద్యార్థులు ముందుకొచ్చి తాము చదివిన పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పూర్వ హెచ్‌ఎంలు గోపాలకృష్ణ, వెంకటేశం, పెంటారెడ్డి, సుదర్శన్, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు అంజయ్య, కవిత, మురళీమోహన్, పూర్వ విద్యార్థులు భూమిరెడ్డి, యాదగిరి, జైపాల్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, ఎల్లారెడ్డి, జి.ఎల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, హరికిషన్‌రెడ్డి, శ్రీరాములు, జ్యోతి, నీరజా, వనజ, కల్పన, అశోక్, సత్యనారాయణ, వెంకట్‌స్వామి, రాఘవులు, యాదగిరి, శ్రీను, రవి, మహేందర్, అంజయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బైరాగిగూడలో గ్యార్మీ వేడుకలు


బైరాగిగూడలో దర్గాకు పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, మైనార్టీ నాయకులు

కందుకూరు: మండల పరిధిలోని బైరాగిగూడలో మైనార్టీ నాయకుడు ఎండీ దావూద్ ఆధ్వర్యంలో శనివారం గ్యార్మీ పండుగను ఘనంగా నిర్వహించారు. యువ నాయకుడు పి.కౌశిక్‌రెడ్డి, జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొని దర్గా వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆలీ, పి.కృష్ణగౌడ్, అందుగుల కుమార్, ఎ.జంగయ్య, వై.మైసయ్య, ఎ.నరేందర్, శివగౌడ్, కరుణాకర్, రమేష్, ఎండీ సర్వర్, భగవంత్, సయ్యద్ ఇమ్రాన్, ఇబ్రహీం, అన్వర్, నిహాల్, మక్దూమ్, రహీం, జావిద్ పాల్గొన్నారు.

రూ.3 కోట్ల మద్యం స్వాధీనం

దిల్‌సుఖ్‌నగర్: ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చి నప్పటి నుంచి దాదాపు మూడు కోట్ల విలువైన అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని 88 కేసులు నమోదు చేసి 23 మందిని అరెస్టు చేశామని సరూర్ నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవీందర్ రావు తెలిపారు. శనివారం ఆర్‌కేపురం సరూర్ నగర్ ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సరూర్‌నగర్ ఎక్సైజ్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, ఆమన్‌గల్, షాద్‌నగర్, ఎల్‌బీనగర్ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 84,440 లీటర్ల మద్యం, 75 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ దాదాపు మూడు కోట్లు ఉంటుందన్నారు. సుంకం చెల్లించని మద్యం, అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాల సమాచారం తెలిస్తే కమీషనర్ కార్యాలయానికి లేదా టోల్ ఫ్రీ నెం. 18004252523 సంప్రదించాలని కోరారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు

దిల్‌సుఖ్‌నగర్: మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో యువత ఎక్కువగా చేరుతున్నారని ఆ పార్టీ ఆర్‌కేపురం డివిజన్ మాజీ యూత్ వింగ్ అధ్యక్షుడు శ్యాంసుందర్ గుప్తా అన్నారు. ఆర్‌కేపురం డివిజన్ బీజేవైఎం సెక్రటరీ చింటూ యాదవ్, బీజేవైఎం నాయకులు నరేష్, మల్లేష్‌లు డివిజన్ మాజీ యూత్ వింగ్ అధ్యక్షుడు శ్యాంసుందర్ గుప్తా ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు బీఆర్‌ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ గుప్తా మాట్లాడుతూ, రెండు మూడు రోజుల్లో ఆర్కే పురం డివిజన్ నుంచి బీఆర్‌ఎస్‌లో భారీ చేరికలు ఉంటాయన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్తామని అన్నారు.

రెండో రోజు 4

- మహేశ్వరంలో నలుగురు అభ్యర్థులు.. ఐదు సెట్ల నామినేషన్లు దాఖలు
- కాంగ్రెస్ నుంచి చిగురింత పారిజాత మద్దతుదారులు
- బీజేపీ తరఫున అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ సతీమణి
- ఇద్దరు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించిన అధికారులు

మహేశ్వరం: మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఎన్నికల్లో భాగంగా రెండో రోజు శనివారం నలుగురు అభ్యర్థులు.. ఐదు సెట్ల నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్‌కు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి తరఫున బడంగ్‌పేట్ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ తరఫున ఆయన సతీమణి అందెల అండాలు రెండు సెట్లు , స్వతంత్ర అభ్యర్థులుగా గుడిపల్లి నర్సింగ్‌రావు, గుంటూరు సుబ్రమణ్య రాహుల్ నామినేషన్లు దాఖలు చేశారు.

కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- పార్టీ మహేశ్వరం అభ్యర్థి కేఎల్‌ఆర్
- హస్తం గూటికి పలువురు నాయకులు


కేఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న పలువురు

కందుకూరు: మహేశ్వరంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని సాయిరెడ్డిగూడకు చెందిన పలువురు జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కేఎల్లార్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. యువత పార్టీలో చేరడం శుభసూచకమని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జర్పుల రవి, భీమానాయక్, ఇ.జగన్, శ్రీను, జె.హరినాథ్‌రామ్, రవి, గోపి, శ్రీను, బలరాం, లక్ష్మణ్, ఇ.కుమార్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు అండగా నిలవండి


ఆర్‌కేపురంలో జరిగిన న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

- న్యాయవాదులను కోరిన మంత్రి సబితారెడ్డి
- ఆర్‌కేపురం డివిజన్‌లో ఆత్మీయ సమ్మేళనం

దిల్‌సుఖ్‌నగర్: ఉద్యమ సమయంలో కేసీఆర్ వెంట న్యాయవాదులు ముందువరుసలో ఉన్నారని, ఒక్కో న్యాయవాది కొన్ని వందల మందిని ప్రభావితం చేస్తారని, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించి అండగా ఉండాలని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి న్యాయవాదులను కోరారు. ఆర్‌కేపురం డివిజన్‌లోని కిన్నెర గ్రాండ్ హోటల్‌లో శనివారం మహేశ్వరం నియోజకవర్గ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ న్యాయవాదుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రూ.వంద కోట్లు కేటాయించారని తెలిపారు. అప్పట్లో తెలంగాణ అని పలుకాలంటేనే భయపడే రోజుల్లోనే దివంగత నేత ఇంద్రారెడ్డి తన వాహనంపై జై తెలంగాణ అని రాసుకొని తిరిగారని గుర్తుచేశారు. ఆయన భార్యగా తాను కూడా న్యాయవాదుల కుటుంబానికే చెందుతానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ శాంతియుతంగా ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకులే ముఖ్యమంత్రిగా అభివృద్ధి చేస్తున్నారని, ఇది కొనసాగాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోని రావాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక ప్రణాళికతో నగరాన్ని విశ్వనగరంగా మార్చుతున్నారన్నారు. మహేశ్వరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎ అభ్యర్థుల గెలుపునకు న్యాయవాదులు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో మొదటి గురుకుల లా కళాశాల ఏర్పాటు చేసి, న్యాయ విద్యను అందుబాటులోకి తెచ్చినట్లు సబితారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, మాజీ ఎస్సీ కమిషన్ సభ్యుడు చిలకమర్రి నరసింహ్మా, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ, బేర బాలకష్ణ, సాజిద్, కృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాలన్నీ అనర్హులకే..


ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగిరెడ్డిపల్లిలో డోలు వాయిస్తున్న అందెల శ్రీరాములు

స్థానికేతరులకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇచ్చారు
- బీఆర్‌ఎస్ కార్యకర్తలకే దళితబంధు కట్టబెట్టారు
- బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్ మండిపాటు
- కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపు

మహేశ్వరం: మహేశ్వరంలో కమలం గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను చిత్తుగా ఓడించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ కోరారు. శనివారం మండల పరిధిలోని నాగారం, నందుపల్లి, పడమటితండా, ఎన్గుచెర్వు తండా, ఎనమిదితండా, నాగిరెడ్డిపల్లి, నాగిరెడ్డి పల్లితండా, పులిమక్త, గొల్లూరు,చిన్న తూప్ర, పెద్దమ్మతండా, నల్ల చెర్వుతండా, మాణిక్యమ్మగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం మండలంలోని మన్సాన్‌పల్లి, సర్దార్‌నగర్, మంఖాల్ గ్రామాల్లో నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూమ్స్ స్థానికులకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఎంఐఎం కార్యకర్తలకు ఇచ్చారన్నారు. మహేశ్వరాన్ని మరో పాత బస్తీగా మార్చేందుకు మంత్రి సబితారెడ్డి కుట్ర చేస్తోందని ఆరోపించారు. దళితబంధు పథకం అర్హులకు ఇవ్వకుండా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, మంత్రి అనుచరులకే ఇచ్చారన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాలు, తండాలు అభివృద్ధి చెందకుండా అమాడదూరంలోకి నెట్టివేయబడ్డాయన్నారు. సర్పంచ్‌లు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే ఇప్పటి వరకు నిధులు విడుదల చేయడం లేదని, కొందరైతే ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బంగారు తెలంగాణ నిర్మాణం చేస్తామన్న సీఎం కేసీఆర్ ఆత్మహత్యల తెలంగాణ మార్చారన్నారు. మహేశ్వరంలో ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. అవినీతి పార్టీలైన బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లను చిత్తుగా ఓడించాలన్నారు. అంతకు ముందు గ్రామాలు, గిరిజన తండాల్లో ప్రచార రథాలతో కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వ పాపయ్య గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి మాసారం చంద్రయ్య గౌడ్, కార్యదర్శులు యాదయ్యగౌడ్, జంగయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు మాధవచారి,ప్రధాన కార్యదర్శి నందీశ్వర్,నాగారం ఎంపీటీసీ కుండె వెంకటేశ్ పాల్గొన్నారు.

సత్తాచాటిన లార్డ్స్ విద్యార్థులు


బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

మీర్‌పేట: జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్- 2023 పోటీల్లో మీర్‌పేట కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడ లార్డ్స్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో మొత్తం 40 పాఠశాలల నుంచి 79 ప్రాజెక్టులు ప్రదర్శించగా తమ పాఠశాల విద్యార్థులు రూపొందించిన ఐఓటీ మెడిసిన్ రిమైండర్ ప్రథమ బహుమతి సాధించిందని విద్యాసంస్థ చైర్మన్ సిద్దాల బీరప్ప తెలిపారు. ఓయూ ప్రొఫెసర్ డా.శ్రీనివాసులు, అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.ప్రసన్న చేతుల మీదుగా బేబి యశస్వి రెడ్డి, సాయికృతి అవార్డును అందుకున్నట్లు చెప్పారు. డిసెంబరు 31న జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు ప్రదర్శించేందుకు ఎంపికైనట్లు తెలిపారు.